# 2024లో చంద్రబాబుకే కాదు.. టీడీపీకీ చివరి ఎన్నికలే

## మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాలాంధ్ర - బ్యూరో విశాఖపట్నం : వచ్చే ఎన్నికలు చంద్రబాబుకే కాదు.. తెలుగుదేశం పార్టీకి చివరి ఎన్నికలు అవుతాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికలు తనకు చివరి ఎన్నికలని చంద్రబాబు నాయుడు ప్రకటించడంవల్ల ఎవరికి నష్టమని ప్రశ్నించారు. 2019లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఉండకపోతే అవే ఆ పార్టీకి, చంద్ర బాబుకి ఆఖరి ఎన్నికలు అయి ఉండేవని అమర్నాథ్ వ్యాఖ్యా నించారు. 2024 ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లోనూ, 25 లోక్ సభ సీట్లలోనూ తెలుగుదేశం పార్టీ పోటీ చేయగలిగే సత్తా ఉందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. తనకు 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని పదేపదే డబ్బా కొట్టుకుంటున్న చంద్రబాబు నాయుడు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రానికి ఏం మేలు చేసారని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో కనీసం గుంటూరు విజయవాడ నగరాలను కూడా అభివృద్ధి చేయలేకపోయారని, కేవలం ఆయన ఆయన, అనుయాయుల భూములు ఉన్న అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసుకోవాలన్న దిశగా తన పాలన కొనసాగించాలని అమర్నాథ్ అన్నారు. మూడు రాజధానులు పేరుతో ఉత్తరాంధ్ర, రాయలసీమను కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పించారని, దానిని అడ్డుకునేందుకు చంద్రబాబు నాయుడు రకరకాల కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు నాయుడు రాయలసీమ పర్యటనలో చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వము, రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. రాయల సీమకు హైకోర్టు ఇస్తామంటే వద్దంటూ అడ్డం పడుతున్న చంద్రబాబు నాయుడుని ఏమనుకోవాలని ఆయన ప్రశ్నించారు. బాబు చేస్తున్న అసందర్భ వ్యాఖ్యలను రాయలసీమ ప్రజలే తప్పు పడుతున్నారని, ఆయన తన పద్ధతి మార్చుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అమర్నాథ్ హెచ్చరించారు.

## 'నాడు- నేడు'తో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నాడు - నేడు పనులతో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలకు మహర్దశ వస్తోందని, నాణ్యమైన మెను, ఇంగ్లీష్ మీడియం విద్యతో విద్యా వ్యవస్థలో దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచి సంస్కరణలు తెచ్చి అభివద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఎస్.సి కార్పొరేషన్ ద్వారా అందుతున్న అన్ని పథకాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలకు పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరాలని అన్నారు. అనంతరం మంత్రి శ్రీ కృష్ణాపురంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలను అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో పాటు కలిసి భోజనము చేసి భోజనము యొక్క రుచి, నాణ్యత, పరిసరాలు చూసి ఆనందం వ్యక్త పరిచారు. కార్య క్రమంలో రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూధనరావు, యస్.సి కార్పోరేషన్ జనరల్ మేనేజరు సునీల్ రాజ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరక్టర్ రమణమూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సమన్వయకర్త సంభాన రూపవతి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్సు, మోనిటరింగ్ కమిటీ మెంబర్ మల్లేశ్వరరావు, స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ ఫ్లోరెన్స్, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారు : ఎమ్మెల్యే పాల్గుణ

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : రాష్ట్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక చంద్ర బాబు నాయుడు మతిభ్రమించి మాట్లాడు తున్నారని అరకు ఎంఎల్ఏ శెట్టి. పాల్గుణ ఎదవ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ప్రాంతాల వారీగా అభివృద్ధి చెందాలన్నా సంకల్పంతోనే మూడు రాజధానుల ప్రక్రియ కు జగన్మోహన్ రెడ్డి పూనుకున్నారన్నారు. స్వలాభాల కొరకు రాజధాని నిర్మాణాలు చేపట్టేది చంద్రబాబునాని ఆయన ఆరోపించారు. రాజకీయంలో తిరుగులేని ధీరుడు అంటూ ప్రసంగాలలో ప్రస్తావించే చంద్రబాబు ఇటీవల కర్నూల్‌లో జరిగిన సమావేశంలో నన్ను గా ఇది నా చివరి అవకాశం ఇవ్వాలంటూ బిక్షాటన చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ చైర్మన్ రాజా రమేష్ జడ్పిటిసి జానకమ్మ ఎంపీపీ ఈశ్వరి వైసిపి ఆనందరావు సర్పంచ్ల ఫోరంలో అధ్యక్షుడు హరి గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు వైసీపీ మండల నాయకులు సింహాచలం కృష్ణారావు గణపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పందులను నివారించాలి

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధిలో పందులు స్వయం విహారం చేస్తున్నడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగు తున్నాయని 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పివి సురేష్ దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం అధికారులతో మాట్లాడి వాటిని నియంత్రిం చేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జీవిఎంసి సిబ్బంది ప్రధాన కలవట్లో ఉన్న పందులను కాల్చగా వాటి పెంపక దారులు స్థానిక కార్పొరేటర్ మరియు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీనిపై కార్పొరేటర్ ఆగ్రహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడతే ఊరుకునేది లేదని వార్తగతిన పందులను ఇక్కడి నుంచి తొలగించకపోతే మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణదారులకు నోటీసులు

విశాలాంధ్ర - మాకవరపాలెం : ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేసినట్టు మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చన్నపాలెంలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో రైతులు పశువుల పాకలు వేశారన్నారు. ప్రభుత్వ భవనాల సముదాయం నిమిత్తం ఆక్రమణలను తొలగించాలని నోటీసులు జారీ చేశామన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రావికమతం : ప్రతి విద్యార్థి శాఖ గ్రంథాలయాలను తప్పనిసరిగా సందర్శించి విజానాన్ని పెంపొందించు కోవాలని కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ పి.సాయి కుమార్ అన్నారు. జాతీయ శాఖ గ్రంథాలయాల 55 వ వార్షికో త్సవాలు సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లా డుతూ విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళిక తయారీకి గ్రంథాలయం ఉపయోగ పడుతోందన్నారు. చదువు తో పాటు విజానం, జనరల్ నాలెడ్జి, ప్రపంచం మొత్తం ఉంటుందని ప్రిన్స్ పాల్ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆది మూర్తి, విశ్రాంతి ఉపాధ్యాయులు బెతా నూకరాజు, గ్రంథాలయ పాఠకులు వెల్లంకి శ్రీను, గ్రంథాలయా ధికారిణి వరాహ మణి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో కార్యవర్గం ఏకగ్రీవం

విశాలాంధ్ర - పరవాడ : ఏపీఎన్జీవోస్ సబ్బవరం తాలూకా యూనిట్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశాఖ జిల్లా ఏపీఎన్జీవో అధ్యక్షుడు నారాయణరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నికను నిర్వహించారు. కార్యవర్గానికి సంబంధించి ఎన్నిక ఏకగ్రీవ మైనట్లు ఎన్నికల అధికారి, ఏపీ ఎన్జీవోస్ జిల్లా జాయింట్ సెక్రెటరీ పి.అప్పలరాజు ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎటి బాబు (పరవాడ పీ.హెచ్.సి), కార్యదర్శిగా కె.జేసుదాస్ (సబ్బవరం పీ.హెచ్.సి), కోశాధికారిగా కె.అజయ్ చంద్ర (వాడచీపురుపల్లి పీ.హెచ్.సి), సహాధ్యక్షునిగా బి.వి.ఎస్ పణి కుమార్(జడ్పీ హైస్కూల్ దేశపాత్రునిపాలెం) ఇతర సభ్యులు . నూతన కార్యకవర్గాన్ని సంఘం సభ్యులు అభినందించారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 'పోరుబాట'

విశాలాంధ్ర - పాయకరావుపేట : అనకాపల్లి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తెలుగు విద్యార్థి సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 తేదీ నుండి 30వ తేదీ వరకు అనకాపల్లి జిల్లా పరిధిలోని సంక్షేమ హాస్టల్ లను పరిశీలించి విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి దేవర శివ యాదవ్, పాయకరావుపేట నియోజకవర్గం అధ్యక్షుడు మాడుగుల కృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మలిపెద్ది సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాప్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నర్సీపట్నం : జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) 30వ వార్షికోత్సవ వేడు కలను నర్సీపట్నంలో ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో టౌన్ ఎస్సైలు గోవిందరావు, ధనుంజయ నాయుడులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై గోవిందరావు మాట్లా డుతూ 30 సంవత్సరాల నుంచి జర్నలిస్టుల సమస్యల కోసం యూనియన్ పనిచేయడం అభినందించ దగ్గ విషయమన్నారు. సమాజంలో అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేయడంలో జర్నలిస్టులు ముఖ్య పాత్ర. మరో ఎస్సై ధనుంజయ నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టులంతా కలిసికట్టుగా ఉండాలని సూచించారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ప్రముఖ సినీనటుడు అల్లరి నరేష్ , చెన్నైకు చెందిన డాక్టర్. శ్రీధరన్, విశ్వాస్ విష్ణు సహస్రనామ సంస్థన్ ఫౌండర్, చెన్నై, పాలకమండలి సభ్యులు, తదితర ప్రముఖులు దర్శించు కున్నారు. శనివారం ఏకాదశి కావటంతో సింహాద్రినాథుని అధిక సంఖ్యలో భక్తులు దర్శించు కున్నారు. ఇప్పటికీ 36 దేశ విదేశాల్లో శిక్షణ ఇవ్వడం జిగిందని, శిక్షణ కావలసిన వారు మా వెబ్ సైట్ లో క్లిక్ చేస్తే ఆన్లైన్ లో ఉచితంగా తరగతులు శిక్షణ ఇస్తామని శ్రీధరన్ తెలిపారు.

## ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గోపాలపట్నం గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల సందర్భంగా శుక్ర వారం గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో సాహిత్య సదస్సు స్థానిక కళాసేవాపీఠం ఆధ్వర్యంలో జరిగినది. జానపద కళలు, రచయితల సమాలోచనలు, కళలకు పూర్వ వైభవం తదితర అంశాలపై చర్చించడమైనది. గ్రంథాల యాధికారి ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో జరిగింది. కార్య క్రమంలో కళా సేవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు, మాట్లాడుతూ సాంప్రదాయకాలలో సంప్రదాయ కలలు, సాహిత్యం, చిత్రలేఖనం, కూచిపూడి, భరతనాట్యం, మొదలైన వాటిపై ఆసక్తిని విద్యార్థినీ విద్యార్థులకు కలిగేటట్టుగా పాఠశాలలో వీటిపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. కళా పీఠం ఇతర కార్యవర్గ సభ్యులు చందు సుబ్బారావు, గొరకల రామదాసు, రాపేటి గంగు నాయుడు, మిద్ది అప్పారావు, జి.సింహాచలం, అల్లు నారాయణ రావు,కోన వెంకటరావు రమేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర - జిమాదుగుల : పాడేరు నియోజక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్‌కి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోంది. మధుర మామిడి, ఎగువ రచ్చపల్లి తదితర గ్రామాల నుంచి టీడీపీకి చెందినటు వంటి నాయకులు కార్యకర్తలు, చిన్నరావు అనుచరులు భారీ సంఖ్యలో వైసీపీలో చేరారు. అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సంయుక్తంగా వీరికి వైసీపీ కండువాలు వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగరావు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గాయత్రీ దేవి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీటీసీలు, సన్యాసి దొర. సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాన్ని సందర్శించిన యూఎస్ ఆచార్యులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : యూఎస్ నోత్రే డామ్ ఫిజిక్స్ అస్ట్రానమీ ఆచార్యులు ప్రొఫెసర్ ఉమేష్ గార్గ్ ఆంధ్రా యూని వర్సిటీలోని న్యూక్లియర్ ఫిజిక్స్ డిపార్ట్ మెంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సెమినార్లో అటామిక్ న్యూక్లియస్ నుండి నక్షత్రాల వరకు పలు అంశాలు పై పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కి వివరించారు. బాగా సైంటిఫిక్ ఆర్టికల్స్ రాస్తారు, వారి ఫలితాలపై శాస్త్రీయ పత్రాలు పరిశోధన నివేదికలు రాయడంలో ఇది పరిశోధనా పండితులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమానికి న్యూక్లియర్ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డా.పి.వి.మధుసూధనరావు, డా.పి.వి.లక్ష్మీ నారాయణ, డా. ఎస్. అప్పన్నబాబు, డా.ఎన్.వి.ఎస్.ఎమ్.లక్ష్మి, ఆంధ్రా యూనివర్సిటీ పరిశోధక పండితులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొ.పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి తన కార్యలయంలో ప్రొ. ఉమేష్ గార్గ్‌ను సత్కరించారు.

## విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - పాడేరు : గిరిజన విద్యార్థుల సంరక్షణపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల కృష్ణ అదేశించారు. శనివారము స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షే మ బాలుర ఆశ్రమ పాఠశాల(నెంబర్1)ను సందర్శించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థి పాంగి నవీన్ మృతిపై ఆరా తీశారు. సంఘటన జరిగిన తీరును, సిబ్బంది తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని నింపారు. ఉపాధ్యాయుల హాజరు పట్టి, విద్యార్థుల హాజరు పట్టి, పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులు అత్యవసరమైతే గాని సెలవులు పెట్టకూడదని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండలరావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్. రజిని, పాఠశాల ఉపాధ్యాయులు జీవివి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలు ర్యాలీ

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల కేంద్రం యస్. రాయవరం గ్రామంలో వెలుగు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్స వాలు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలు పై అవగాహన చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపిటిసి బొలిశెట్టి గోవిందరావు, వెలుగు ఎపిఎం రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానం పెంపునకు పుస్తక పఠనం దోహదం

### విఎంఆర్‌డీఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల

విశాలాంధ్ర - విశాఖ : విజ్ఞానాన్ని పెంపొందించేందుకు పుస్తక పఠనం ఎంతో ఉపయోగ పడు తుందని విఎంఆర్‌డిఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల అన్నారు. విశాలాంధ్ర విశాఖ 21వ పుస్తక మత్సహోత్సవాన్ని శనివారం ఆమె సందర్శించారు. పుస్తక ప్రదర్శనలో లభ్యమవుతున్న పుస్తకాల వివ రాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తెలుగు భాష అభివృద్ధి, తెలుగు సాహిత్యాన్ని పాఠ కులకు చేర వేయడంలో విశాలాంధ్ర చేస్తున్న కృషి అభినందనీ యమని కొనియాడారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ఆదరణ తగ్గలేదని అన్నారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వయస్సుల వారికి ఉపయోగపడే వేలాది ప్రచురణలు ప్రదర్శలో ఉండడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.ఎ.రాజు, సిబ్బంది మూర్తి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'గడగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి, అగ్రహారం గ్రామాలలో శనివారం నాడు యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యూ.వి.రమణ మూర్తి రాజు (కన్నబాబు)"గడప గడపకు మన ప్రభుత్వం" కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్తూ అవ్వా తాతలను, మహిళలను, రైతన్నలను పలకరిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎవరైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే తక్షణమే వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చి సంక్షేమ ఫలాలు అందజేయ్యాలని వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ ఛైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ ఛైర్మన్ పిల్లా రమకుమారి, ఎంపిపి గోవింద్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఎంపీడీఓ ప్రసాద్ రావు, మున్సిపల్ డిఈ వీరయ్య, మెప్మా సిఎమ్ఎమ్ పద్మావతి, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యవహార శైలి హాస్యాస్పదం : ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వ్యవహార శైలి హాస్యాస్పదంగా ఉందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఎద్దేవా చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు పర్యటనలో చంద్రబాబును స్థానికులు అడ్డుకుంటే, దానిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులను కార్యకర్తలను ఇష్టానుసారం మాట్లాడటం దారుణమని మండిపడ్డారు. వైసిపి నాయకులను వెంట తరుముతామంటున్న చంద్రబాబు, ఆయన పార్టీ నాయకులు, తాము తిరగబడితే జనాల్లో తిరగగలరా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలే చివరి ఎన్నికలు అంటూ చంద్రబాబు ప్రజల సానుభూతి కోసం పాకులాడుతున్నారన్నారు. 2019లోనే తెలుగుదేశం పార్టీని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు బైలపూడి భగవాన్ జైరాం, కోడిగుడ్ల దేవి సాంబ, ఆదిరెడ్డి మురళి, ఎల్బీ నాయుడు, నక్క కనకరాజు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కె. కోటపాడు : మండలం లోని మర్రివలస గ్రామం లో అఖిల భారత భవన నిర్మాణకార్మిక సంఘం 7వ జాతీయ మసభలు జయప్రదం కోరుతూ గ్రామాలలో విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ, సీపీఐ మండల కార్యదర్శి దేముడు బాబు, ఏఐటీయూసి నాయకులు రామారావు, వాయి బోయిన. శేఖర్, మాజి ఉప సర్పంచ్ రెడ్డి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26, 27, 28, తేదీల్లో రాజమండ్రి లో జరుగు మహాసభలకు 26న రాజమండ్రి పట్టణం లో భారీ ర్యాలీ, బహిరంగ సభ,27,28, తేదీల్లో ప్రతినిధులు సభ జరుగుతుంది నీ అన్నారు, రాష్టంలో జగన్ మోహన్ రెడ్డి అధికారం లో వచ్చిన తర్వాత సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేసి భవన నిర్మాణకార్మికులు కు తీవ్ర అన్యాయం చేశారు అని అన్నారు, సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేసి సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులు కు పథకాలు అందించాలనీ లేకుంటే వైసీపీ ప్రభుత్వాన్నికి తగ్గిన గుణపాఠం చెప్పుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఎస్.సూర్యనారాయణ, రామునాయుడు, ఇ.రాము,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

విశాలాంధ్ర - చీడికాడ : మండల కేంద్రంలోని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తామన్నారు నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తమరణ చిన్నంనాయుడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మండల కొండబాబు తదితరులు పాల్గొన్నారు

కశింకోట : తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతోత్సవం ఘనంగా జరిగింది. తాళ్లపాలెం యం.పి.టి.సి లగిశెట్టి భవాని గణేష్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 38 మంది విద్యార్థులు పాల్గొనగా వ్యాయామ ఉపాధ్యాయులు వి.రాము ఈ పోటీలను నిర్యాహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎ. విజయ పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి కె.జగన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## సంపూర్ణ ఆరోగ్యంతో విజ్ఞానం



విశాలాంధ్ర - కోటవురట్ల : విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నట్లయితే విజ్ఞానవంతులవుతారని కే. వెంకటాపురం పిహెచ్సి వైద్యాధికారి సుదీప్ అన్నారు. శనివారం లింగాపురం గ్రామంలో ఫ్యామిలీ హెల్త్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రోగులను పరీక్షించి, వారికి అవసరమైన మందులు అందజేశారు. అనంతరం స్థానిక ఎంపీపీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులను తనిఖీ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితులను ఉపాధ్యాయుడు రాముని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటే విజ్ఞానం మీ సొంతం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇష్టంతో చదివి మంచి ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ గోవిందరావు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం దుర్గాభవాని, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## విచారణ జరిపి సర్వ హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండల రెవెన్యూ పరిధిలో ఉన్న కొండలో 15 సెంట్లు విస్తీర్ణం భూములో గత 40 సంవత్సరాల నుండి నీలగిరి పంటలు వేసుకుని ఫలసాయం పొందుతున్నారు, సంబంధం లేని కొందరు వ్యక్తులు తోట నరికి వేయడంతో అందులో గ్రావెల్ తీసేయడం మొదలు చర్యలు చేపట్టారు. కంచు బోయిన చిన్న శీను, ముద్దాడ పెద్ద నారాయణ, వివరాలు తెలిపిన ప్రకారం సుమారు 10 సెంట్లు భూమికి విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని, ఇది వరకే స్పందనలో ఫిర్యాదు చేశామని దీనిపై జాయింట్ కలెక్టర్ విచారణ జరిపించి సర్వ అధికారాలు తమ కల్పించాలని అలాగే రక్షణ కూడా కల్పించమని కొంచు బోయిన చిన్న శ్రీను, ముద్దాడ పెద నారాయణ, తదితరులు అధికారులను కోరారు.

## ఇంటర్ విద్యార్థిని మృతి

విశాలాంధ్ర - అనంతగిరి : మండల కేంద్రం కు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడిగూడ జలపాతం వద్ద ఇంటర్ చదువుతున్న జయంతి అను విద్యార్థిని జారిపడి మృతి చెందింది. శనివారం సుమారు నాలుగు గంటల సమయంలో తన స్నేహితులతో కలసి తాడిగూడ జలపాతం వద్ద భారీగా ఉన్న లోయ వద్దకు వెళ్లి జారి పడి మృత్యువాత పడింది. అనంతగిరి జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం హెచ్ ఇ సి చదువుతున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఈ సంఘటనపై అనంతగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొనికేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## హరిజన అభ్యున్నతికి కృషి చేసిన 'పురిపండ'

విశాలాంధ్ర - విశాఖ : హరిజన అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పురిపండ అప్పలస్వామి అని ఆచార్య ఎస్ఎం ఇక్బాల్ కొనియాడారు. విశాలాంధ్ర విశాఖ 21వ పుస్తక మహోత్సవ ప్రాంగణం టర్నర్ సత్రంలో శనివారం సాయంత్రం అరసం, విశాలాంధ్ర సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన "పురిపండను గుర్తు చేసుకుందాం" సాహిత్య కార్య కమంలో ఇక్బాల్ ముఖ్యవక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన పురిపండ ముఖ్యంగా ఖాదీ ప్రచార ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. వ్యావహారిక భాషలో అనేక రచనలు చేశారని అన్నారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ఆచార్య అయ్యగారి సీతారత్నం, అడపా రామకృష్ణ, ఎస్. హనుమంతరావు, బొడ్డు కూర్మారావు తదితరులు పురిపండ రచనలు, వ్యావహారిక శైలి, వాడుక భాష అభివృద్ధికి, సాహిత్య ప్రస్థానంలో ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. డాక్టర్ ఎల్ఆర్ స్వామి, మాటూరి శ్రీనివాస, చిన సత్యనారాయణ, చింతా ప్రభాకర్, స్వరాజ్యం, రమణయ్య, శేఖర్ మంత్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులపై ఉక్కుపాదం?

విశాలాంధ్ర - గాజువాక : ఉక్కు కర్మాగారం లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులపై ఉక్కు పాదం పడనుంది? తొలగించే చర్యలు మొదలయ్యాయి. ఉక్కు సియస్‌డి, టౌన్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ మొదలగు డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తగ్గించే యోచనలో యాజమాన్యం వుంది. ఇటీవల కాలంలో యాభై మంది నిర్వాసితులు కు ఉపాధి నుండి తొలగించే చర్యలు మొదలయి నట్టు తెలుస్తోంది. ఈ విషయం లో ఉక్కు శ్రామిక సంఘం (టియన్‌టీయుసి) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.కాని స్థానిక యాజమాన్యం ప్రైవేటు యాజమాన్యాలకు వంత పాడుతున్నారున్న అభియోగాలు ఉన్నాయి. వారితో కుమ్మక్కు అయ్యారని కార్మికుల ఆరోపణలు.ఉక్కు కర్మాగారం ఏర్పాటు నిర్మాణం కోసం భూమిని ఇచ్చిన రైతు కుటుంబంలో మిగిలిన చిన్న ఉపాధి నుండి తొలగించే చర్యలు వెంటనే ఆపాలని శ్రామిక సంఘం టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడి రాజు అధ్యక్షులు కరణం సత్యారావు, పాండురంగ జయరాజు, యమ్ ప్రకాష్ యాదవ్, యమ్‌కె. రెడ్డి, డొక్కా రమేష్, కె వేణు రెడ్డి, గొందేశి వేణు రెడ్డి బైరెడ్డి చిన్న రెడ్డి డి.నరిసింగరావు, రెడ్డి యమ్ అప్పల రెడ్డి, జి.నూకరాజు, కె.సొమేశ్, కె.రాజు, హెచ్ సతీష్, ఉరుకూటి సింహాద్రి, దేవర ఆనంద్, పేర్ల నూకరాజు మాట్లాడుతూ వెంకటనే నిలుపు చేసి కార్మికులకు విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## లాడ్జిను కూల్చివేయాలనే నోటీసును వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - అరకులోయ : ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అరకు లోయ టౌన్షిప్లో గిరిజనుడు నిర్మించిన విజయ్ విలాస్ లాడ్జిను కూల్చి వెయ్యాలని నోటీసు జారీ చేయడాన్ని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర తీవ్రంగా ఖండించారు. తక్షణమే జారీచేసిన నోటీస్ రద్దు చెయ్యాలనీ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ పంచాయితీ అధికారులు 1/70 చట్టాన్ని ఉల్లంఘించి బినామీ పేర్లతో ఎటువంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా లాడ్జిలు నిర్మించి వ్యాపారం చేస్తున్న గిరిజ నేతరుల లాడ్జిలు కూల్చ కుండా స్థానిక గిరిజనుడు నిర్మించిన విజయ్ విలాస్ లాడ్జిను కూల్చాలని నోటీస్ ఇవ్వడం గిరిజన గిరిజన సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. గిరిజనులు నిర్మిస్తున్న లాడ్జిని కూల్చాలని గిరిజనులకు వ్యతిరేకంగా నోటీసు ఇస్తు 1/70 చట్టాన్ని ఉల్లంఘించి అడ్డగోలుగా లాడ్జి లు నిర్మిస్తున్న గిరిజ నేతరులకు సహక రిస్తున్న పంచాయితీ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు 1/70 చట్టం ఉల్లం ఘించి పెద్ద పెద్ద భవనాలు, లాడ్జిలు నిర్మించి వ్యాపారం చేస్తున్న చర్యలు తీసుకోనీ అధికారులు స్థానిక గిరిజనుడు పంచాయితీ అనుమతి పొంది లాడ్జి నిర్మించి నడవడానికి చట్ట విరుద్ధంగా నడుపుతున్నట్లు నిర్ధారించి లాడ్జి కూల్చి వేస్తున్నట్లు నోటీస్ ఇవ్వడన్ని గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తక్షణమే అధికారులు ఇచ్చిన నోటీస్ వెనక్కు తీసుకో వాలన్నారు. ఈ కార్య క్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న గిరిజన సంఘం నాయకులు పి.చిన్నబాబు, జగన్నాథం పాల్గొన్నారు.

# అధికారమనే మానసిక వ్యాధితో చంద్రబాబు

**- జనంతో జగన్ బంధం ఎప్పుడో ముడిపడింది**
**- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం**

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : 'జనం-జగన్' బంధం ఎప్పుడో ముడిపడిపోయింది, అది 2024 ఎన్నికల్లోనూ ప్రతిబింబిస్తూ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పీకర్ తమ్మినేని సీతారామ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారమనే మానసిక వ్యాధితో చంద్రబాబు బాధపడుతున్నాడని ఈ సారి మహిళలే చంద్రబాబును తిరస్కరించి ఇంటికి పంపడం ఖాయమన్నారు. బాబు రాజకీయ అంపశయ్యపై ఉన్నారు. జనం వెంటిలేటర్ తీసేస్తే ఇక ఆయన పని అయిపోయి నట్లేనని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ఓటమి ఖాయమన్నారు. బాబు చేసే యాత్రలు... అసమర్థుడి అంతిమయాత్ర లాంటివని గత మూడు రోజులుగా కర్నూలు జిల్లా పర్యటనలో బాబు పర్యటనలో మాట్లాడే మాటలు వింటుంటే రాబోయే ఎన్నికల్లో గెలుపుపై ఆయనకు నమ్మకం కోల్పోయినట్లు కనిపిస్తోందన్నారు. బాబుకు దమ్ముంటే.. గత ఎన్నికల్లో 612 వాగ్దానాలతో విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను బయటకు తీసి మాట్లాడాలన్నారు. ఎన్నికల సమయంలోనే బాబుకు ఎన్టీఆర్ గురుకొస్తారు, ఆయన విగ్రహాలను, ఫ్లెక్సీలను ఆవిష్కరిస్తారని, వెన్నుపోటు పొడిచి ఆయన్ని వైకుంఠానికి పంపేసిన బాబూ...ఎన్టీఆర్ ఆత్మ బాబు వెంటే పరిభ్రమిస్తోందని..ఏదో ఒకరోజున ఆయన ఆత్మ కలలోకి వచ్చి బాబు గుండెలపై కూర్చుని.. పీక పిసికేయడం ఖాయం...'అని సీతారాం వ్యాఖ్యానించారు. ప్రజల ముందు మాట్లాడేటప్పుడు దిగజారి పోయి మాట్లాడరాదని ఎన్నికలు సమీపించే కొద్దీ బాబు ఇంకా దిగజారిపోతారని, బాబును దగ్గర్నుంచి చూసిన మనిషిని గా.. ఆయన ఎంత నీచానికి దిగజారుతారో సీతారాం ఉదహరిస్తూ... నాయీ బ్రాహ్మణులు బాబును కలిస్తే మీ తోకలు కత్తిరిస్తానని వారితో దురుసుగా మాట్లాడినందుకు.. బీసీలు, బాబు పిలకనే కత్తిరించి పంపార న్నారయ. మత్స్యకారులతోనూ ఇలాగే వ్యవహరించి, తన నైచ్యాన్ని ప్రదర్శించాడు, దానికి ఫలితం గత ఎన్నికల్లో అనుభవిం చారన్నారు. సంక్షేమం, అభివృద్ధి తన పాలనా నేత్రాలుగా జగన్మోహనరెడ్డి భావిస్తున్నారు కనుకే ఆయనే తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని సీతారాం పునరుద్ఘాటించారు. ఇటీవల ప్రధాని విశాఖ వచ్చిన సందర్భంగా ఆయన సమక్షంలోనే వేదికపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలే తప్ప తనకు రాజకీయ ప్రయోజనాలు లేవని కుండబద్దలు కొట్టారని చెప్పారు.

## ప్రజా సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ జగన్
### ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : ప్రజా సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అరకు ఎమ్మెల్యే శెట్టి. ఫాల్గుణ చెప్పారు. స్థానిక ఎంపీపీ ఈశ్వరి, జెడ్పిటిసి జానకమ్మల ఆధ్వర్యంలో పంచాయితీ లోగిలి గ్రామంలో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తున్నారన్నారు. ప్రతి గడప గడప గిరి మహిళలు నోటా జగనన్న పేరు ధ్వనిస్తుం దన్నారు. ప్రతి ఒక్క అర్హుడైన గిరిజనుడు పథకాలు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. సంక్షేమ పథ కాలపై గిరి మహిళలకు వివరించారు. అంతకుముందు ఆ గ్రామ గిరిజనులు గిరిజన సంప్రదాయ దింసా నృత్యాలతో పూలమాలలతో సత్కారిస్తూ ఎమ్మెల్యే ఫాల్గుణను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ చైర్మన్ రాజా రమేష్ ఆ పంచాయతీ ఎంపీటీసీ జెమ్మా, వైసిపి ఆనందరావు, లలిత సర్పంచులు నాగేశ్వరరావు హరి మహిళా నాయకురాలు శాంతి లీలారాణి వైసిపి మండల నాయకులు కే సింహాచలం గణపతి సునీల్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడు వివాహానికి చంద్రబాబును ఆహ్వానించిన వేగి దంపతులు.

విశాలాంధ్ర - పెందుర్తి : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును తెలుగు యువత మాజీ అధ్యక్షుడు, జీవీఎంసీ 96వ వార్డు టీడీపీ అధ్యక్షుడు వేగి పరమేశ్వర రావు దంపతులు తమ కుమారుడు వేగి వినయ్ వివాహానికి సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో కలిసి పరమేశ్వరరావు దంపతులు అమరావతిలో చంద్రబాబును కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. డిసెంబర్ 8న పెందుర్తిలో జరగనున్న వివాహానికి హాజరుకావాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు కుటుంబ సభ్యులను చంద్రబాబు ఆశీర్వదించారు.

## కేన్సర్‌ను జయించిన వారి గాధలతో విక్టోరియస్ వనితలు

విశాలాంధ్ర - విశాఖసిటీ : కేన్సర్‌ను జయించిన వనితల వీరగాథల్ని వివరించేందుకు అపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమాన్ని శుక్రవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారం భిస్తూ మాట్లాడారు. వీరగాథల ద్వారా మరింత మందికి ఆత్మవిశ్వాసం, ధైర్యం, నమ్మకం కలుగు తుందన్నారు. ప్రపంచంలో మూడో ప్రాణాంతక వ్యాధిగా పేరొందిన కేన్సర్‌పై ఇప్పటికే అనేక దేశాలు పోరాటం ప్రారంభించాయని, భారత్‌లో సుమారు 20 లక్షల మంది, అందులోనూ అధికంగా యువత ఈ కేన్సర్‌తో బాధపడుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయన్నారు. అందుకే విక్టోరియస్ వనితల పేరిట ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం మహిళలకు మరింత హామీ లభించింది. 200వీర వనితలు పాల్గొనగా వారికి వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, ప్రొఫెసర్ శాంతమ్మ పాల్గొని మాట్లాడారు. ఆస్పత్రి కేన్సర్ నిపుణులు డాక్టర్ సుమన్‌దాస్, డాక్టర్ ప్రవీణ్ అడుసుమిల్లి, డాక్టర్ రమేష్ అలమూరి, డాక్టర్ జయశ్రీ కూన, డాక్టర్ హేమంత్ వర్మ, ఆస్పత్రి సీఈవో జె.రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబునాయుడు : ఎమ్మెల్యే కన్నబాబు

విశాలాంధ్ర - యలమంచిలి : ఇటీవల కర్నూలులో జరిగిన సభలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాడు చేసిన వ్యాఖ్యలపై యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) శనివారం నాడు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం మొత్తాన్ని అభివృద్ధి చేసే దిశగా అతి విన్న వయస్సులోనే అత్యున్నతంగా ఆలోచించి రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణ చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా ప్రకటిస్తే చంద్రబాబు నాయుడు మటుకు కేవలం అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలంటూ విశాఖను అభివృద్ధి చెందనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఇలాగే ఆయన వైఖరి ఉన్నట్లయితే విశాఖపట్నంలో చంద్రబాబు నాయుడుని అడుగు పెట్టనివ్వనన్నారు. పరిపాలన రాజధాని విశాఖ ప్రజలంతా ఏకతాటిపై నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లా రమకుమారి,మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ,ఎంపిపి గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా,వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొరతో పాటుగా పలువురు ఉన్నారు.

## గృహ నిర్మాణాలు వేగ వంతం చేయండి

విశాలాంధ్ర - కె. కోటపాడు : జగనన్న లే అవుట్ లలో గృహ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతంగా పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి కోరారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారము మండలంలోని అనందపురం. లంకవాని పాలెం. కోరువాడ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి తో పాటు మండల అధికారులు జగనన్న లే అవుట్ లలో పరిశీలించి ఇళ్ల నిర్మాణా లను పరిశీలించారు. కాలనీలో రోడ్లు. విద్యుత్తు. నిర్మాణానికి అవసరమగు నీరు. ఇసుక మొదలగు మౌలిక సదుపాయాలను పరిశీలించారు. లబ్ధిదారులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతి శనివారము హౌసింగ్ డే గా ప్రకటించినందున మండలంలో గల గ్రామాల పర్యటించి హౌసింగ్ కాలనీలో సమస్యలను తెలుసుకోవడం లబ్ధిదారులతో మాట్లాడడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాంద్రేగుల శచి దేవి. తాసిల్దార్ రమేష్ బాబు. హౌసింగ్ ఏఈ. బి రవిబాబు. ఎనర్జీస్ ఏపీవో. వసంత్ కుమార్. ఓ పి ఆర్ డి. ప్రసాదు. మొదలగు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు బెహరా కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించన రీజనల్ పోలీ ఫెస్ట్ లో బెహరా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని కళాశాల డైరెక్టర్ బెహరా విజయ చైతన్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ కంచరపలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నేల 15,16 తేదీల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 28 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబందించి సుమారు 126 ప్రాజెక్టులు ప్రదర్శించాయని అందులో 20 ప్రాజెక్టులను ఈ నెల 23,24,25 తేదీల్లో విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఫెస్ట్ కు టెక్నికల్ అధికారులు ఎంపికచేశారని అన్నారు. దీనిలో మన బెహరా కళాశాల విద్యార్థులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రదర్శించిన నాలుగు ఉత్తమ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని రాష్ట్ర స్థాయిలో కూడా బెహరా కళాశాల ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేస్తుందని డైరెక్టర్ బెహరా చైతన్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అధ్యాపకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీలా ప్రసాద్, ప్రాజెక్ట్ గైడ్ లు శ్రావణి, దమోధరరావు, శ్రీకాంత్, ప్రాజెక్ట్ విద్యార్థులు ప్రభాస్, ప్రశాంత్ రెడ్డి, మోక్ష్, నవ్యతేజ, మణికంఠ, తేజ, మేఘన, ఆశ్రిత ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఆర్పిఆఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర -పాడేరు : వంతడపల్లి గ్రామంలో 234 సిఆర్పిఆఫ్ బెటాలియన్ పోలీసుల ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లను సిఆర్పిఆఫ్బెటాలియన్ డిఎస్ పి మురగవెల్లి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు గురి కాకూ డదని, ఈజీ మణి కోసం పాకులాడే ప్రయత్నం చేసి విలువైన భవిష్యత్ నాశనం చేసుకోకూడదని,ఆటలతో ఆరోగ్యం మన చెత్తికే ఉంటుందని వ్యాయామం చేయడం వల్ల నిత్యం ఉల్లాసంగా ఉండావచ్చు అన్నారు. యువతకు ఎంతో మేలు చెయ్యాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ ఆర్ ఐ సత్తు రాజు,లోకల్ పోలీస్ కానిస్టేబుల్ గణపతి, సిఆర్పిఆఫ్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ 9.905 వేల కోట్లు ఎస్సీ నిధులు నవరత్నాలుకి మళ్లింపు
### ఎస్సీ మోర్చా జిల్లా ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక

విశాలాంధ్ర - పాడేరు : కేంద్ర ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి 4 ఏళ్లలో రూ 9.906 వేల కోట్ల రూపాయల ఇచ్చిన నిధులు రాష్ట్రలో వైసిపి ప్రభుత్వం నవరత్నాలుకి మళ్లించి ఎస్సి లను మోసం చేసిందని బీజేపీ ఎస్సి మోర్చా అరకు జిల్లా ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమంగి మండలం , జడ్డంగి, గంగవరం మండలం ఏటపల్లి గ్రామంలో బీజేపీ ఎస్సి మోర్చా బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమం అంబెద్కర్ కాలనీ లో వీధి సమావేశంలో గ్రామస్తులు కు కేంద్ర ప్రభుత్వ పథకాలు తో కూడిన కరపత్రాలు ఇచ్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ఎస్సి ఎస్టీ లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. అల్లూరి జిల్లా ఎస్సి మోర్చా ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అవినీతి పాలన సాగు తోందని అని ఇసుక మాఫియా, మద్యం మాఫియా తో లక్షల రూపాయల ఎమ్మెల్యేలు ఎంపీలు అండతో రాష్ట్రంలో వైసీపీ ఖజానాకు డబ్బులు వెళుతున్నాయి అని రవికుమార్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్తు, అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న ప్రతీ రూపాయలు కేంద్రం నుంచి ఇస్తున్నారు.అని ఇప్పటి వరకు ఎస్సిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 9.905 వేల కోట్ల రూపాయలు కేంద్రం 4 ఏళ్ల లో ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ల అభివృద్ధి కి ఒక్క రూపాయకూడా అభివృద్ధి కి ఖర్చు చెయ్యలేదు అని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ కూడా లేదని వైసీపీ జగన్మోహన్‌రెడ్డి వవరత్నాలకు అభివృద్ధి నిధులు మళ్లించి ఎస్సి, ఎస్టీలని మోసం చేస్తున్నారని రవికుమార్ పెనుమాక రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు రాబోయే రోజుల్లో బీజేపీ జనసేన అధికారంలోకి రావడం ఖాయమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యామగిరి అర్జున్, మండల బీజేపీ అధ్యక్షుడు సూరిబాబు గ్రామస్తులు, యువకులు మహిళలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి మహిళా సాధికారత అవసరం

విశాలాంధ్ర - మల్కాపురం : దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి మహిళా సాధికారత ఎంతో అవసరం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి కొండా రమాదేవి అన్నారు. స్థానిక మల్కాపురం లోని జి.వి.ఎం.సి.హైస్కూల్ ప్రాంగణంలో జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మహిళా సాధికారత సదస్సును ఉద్దేశించి ముఖ్యఅతిథిగా ఆమె మాట్లాడుతూ - మహిళలు అన్ని రంగాల్లో భాగం పంచుకున్నప్పుడే సంపద సృష్టి జరుగుతుందని, పేదరికం నిర్మూలించబడుతుందని అన్నారు. మహిళల విద్యకు, చైతన్యానికి, ఆరోగ్యానికి, ఉపాధికి తగిన ప్రాధాన్యత అంతా ఇవ్వాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జిల్లా వై. ఎస్.ఆర్.సి.పి. అధికార ప్రతినిధి శ్రీ కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ- గ్రంథాలయం కుల, మతాలకు అతీతంగా అందరికీ దేవాలయం వంటిదని అన్నారు. ప్రతి పుస్తకం భగవంతుడితో సమానం అని అన్నారు. మహిళా సాధికారతకు మగవాళ్ళ తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సమావేశానికి జి.వి. ఎం. సి. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎల్.అరుణకుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ- జిల్లా స్థాయి సదస్సు తమ పాఠశాలలో జరగడం తమకు గర్వకారణమని, అందుకుగాను గ్రంథాలయ అధికారులు అందరికీ కృతజ్ఞతలని అన్నారు. సమావేశంలో సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కుమారి గెద్దం ఉమ, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి. హెచ్. కాంతారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ఆర్.సి. హెచ్.వెంకట్రావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు, గ్రంథాలయ అధికారి అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు హర్షిత, రోవేనా మరియు ఉమ మహిళా సాధికారతపై తమ భావాలను పంచుకున్నారు. జి. వి.ఎం.సి. హైస్కూలు చిన్నారి హరి గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అద్భుతంగా ప్రసంగించి, అందరిని ఆకట్టుకున్నారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని భాగ్యలక్ష్మి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి, గ్రంథాలయ కమిటీ సభ్యులు కె.సత్తిరాజు, బి.సత్యానందం, జి.వి.ఎం.సి.హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు.

## విద్యార్థులకు డిబేట్ పోటీలు

విశాలాంధ్ర - కె. కోటపాడు : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారము మండలంలోని చౌడువాడ. మండల కేంద్రం కోటపాడు లో గల శాఖ గ్రంథాలయం యొక్క గ్రంథాలయ అధికారులు ఎం. పద్మావతి. కే.సౌమ్య. విద్యార్థులకు డిబేట్ వ్యాచ రచన పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు రోజున బహుమతులు ప్రధాన చేయబడినని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కళాశాలలో 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' చిత్ర ప్రోమోషన్ యూనిట్

విశాలాంధ్ర- కూర్మన్నపాలెం : విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం చిత్ర ప్రోమోషన్‌లో భాగంగా ఆ చిత్ర బృందం దువ్వాడ విజ్ఞాన్ కాలేజీలో శనివారం సందడి చేశారు. చిత్ర కథానాయకుడు అల్లరి నరేష్, కథానాయకురాలు ఆనంది, కమీడియన్ ప్రవీణ్, సరిలేరు నీకెవ్వరూ సినిమా ఫేమ్ నటుడు కుమనన్ సేతురామన్, డైరెక్టర్ ఎ.అర్.మోహన్ విద్యార్థులతో మాట్లాడారు. తమ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరారు. విజ్ఞాన్ కళాశాలలోని విద్యార్థులంతా ఈ కార్యక్రమానికి గుమిగూడారు. అల్లరి నరేష్ ఈ సందర్భంగా విజ్ఞాన్ కళాశాల రెక్టర్ వి. మధుసూధనరావు మరియు కళాశాల యాజమాన్యానికి, విద్యార్థులకు వారు చూపించిన ఆతిథ్యానికి మరియు అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు.

## మధ్యవర్తిత్వం లేని పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - జిమాడుగుల : పాలనలోని నిబద్ధత, జవాబుదారీతనం తీసు కొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని పాడేరు శాసనసభ్యులు లిపాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మధ్యవర్తిత్వం లేని పాలనను తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి జగన్ గారిని ఆమె పేర్కొన్నారు. సొలభం గ్రామ సచివాలయం -2 పరిధిలో మధురమామిడి, రీమల, ఎగువ రచ్చపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి గొడ్డేటి మాధవి పాడేరు శాసనసభ్యులు లిపాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలి ముఖ్య అతిథులుగా హాజరై గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్య క్రమంలో భాగంగా 117 గడపలను ఇరువురు సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ ఇతర పథకాలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పారదర్శకమైన పాలన ఈ ప్రభుత్వంలోనే సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తలుపు తట్టి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ దేనిని ఆమె పునరు ద్ఘాటించారు. 2024 లో కూడా వైయస్ జగన్మో హన్ రెడ్డి గారిని ముఖ్య మంత్రిగా చేసుకు నేందుకు ప్రజలంతా సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని మరో ముప్పై ఏళ్ల పాటు ఆయనే సీఎంగా కొనసాగితే రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానాన్ని చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవక్క సంక్షేమం, మరోవక్క అభివృద్ధిని సమపాలలో చేసుకుంటూ వెళుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారిని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నరసింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.గాయత్రి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ ఎస్ మత్స కొండం నాయుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, లువ్వాసింగి ఎంపిటిసి జి సన్యాసి దొర, జి.మాడుగుల ఎంపీటీసీ ఎం.విజయ కుమారి, యువజన అధ్యక్షులు కళ్యాణం, సోషల్ మీడియా ఎస్.లక్ష్మణ్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఏ సమస్య వచ్చినా నాకు తెలియజేయండి - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ఎమ్మెల్యే యూ. వి.రమణమూర్తి రాజు(కన్నబాబు)కి తెలియడంతో ఈ విషయంపై పలువురుతో సంప్రదింపులు జరిపిన అనంతరం శనివారం నాడు కళాశాలకి వచ్చారు. మొదటిగా కళాశాల సిబ్బందితో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇన్ని విషయాలు కళాశాలలో జరుగు తున్నప్పటికి తనకు ఎందుకు తెలియపరచలేదని సిబ్బందిని ప్రశ్నించారు. దీనిపై సిబ్బంది పలు సమాధానాలు ఇచ్చారు.తదుపరి కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాల మనందరిది అని విద్యార్థులకు ఎటువంటి సమస్యలున్నా తనకి వెంటనే తెలియజేయాలంటూ ఆయన కాంటాక్ట్ నెంబర్ ఇచ్చారు. అనంతరం కళాశాల విద్యారినులు బదిలీ అయిన ఇద్దరు అధ్యాపకులను కళాశాలకి తిరిగి తీసుకురావాలంటూ ఎమ్మెల్యేని అడగగా ఆయన ఆ విషయంపై సానుకూలంగా స్పందించారు. శుక్రవారం వరకు కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసిన వినోద్ బాబు వేరే కళా శాలకు బదిలీ అయినట్లు సమాచారం. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యేతో పాటుగా పలువురు ఉన్నారు.

## వెంకటాద్రి నగర్ లో వెజిటబుల్ బజారు: ప్రారంభించిన కార్పొరేటర్ సేనాపతి వసంత.

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు వెంకటాద్రి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెజిటబుల్ బజారును స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు శనివారం ప్రారంభించారు. సుజాతనగర్, వెంకటాద్రి నగర్, టీచర్స్ లేఅవుట్, నాగమల్లి లేఔట్, తదితర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ బజారును ప్రతి శనివారం నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వసంత మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నివసించే వేలాది కుటుంబాలకు ఈ బజారు ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సేనాపతి శంకర్రావు, బజారు ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బండారు నాయుడు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిపై లైంగిక దాడికి యత్నం

విశాలాంధ్ర - నాతవరం : అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం తాండవ ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినిపై లైంగిక దాడియత్నం జరిగింది. వివరాల్లోకి వెళితే కొయ్యూరు మండలం ఆడాకుల గ్రామానికి చెందిన యువతి తాండవ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఎప్పటి లాగే శుక్రవారం తమ గ్రామం నుంచి బస్సుపై పాఠశాలకు వచ్చింది. అక్కడే నాడు నేడు పనుల్లో భాగంగా అదనపు భవనం నిర్మాణం జరుగుతుంది. ఆ నిర్మాణం పనుల్లో భాగంగా పని చేసేందుకు వచ్చిన కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం బలరాంపురం గ్రామానికి చెందిన పిలకా రమణ ఆ యువతని తాళాలు తెమ్మని కోరాడు. పాఠశాలలో మిడ్డేమిల్ వర్కర్‌గా ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి తా ళాలు తీసుకొచ్చింది. రమణ తాళాలు తీసి లోపలికి వెళ్ళమని కోరాడు. దీంతో యువతి తలాలు తీసి లోపలికి వెళ్ళగా ఎవ్వరూ లేకపోడంతో వెనక నుంచి వెళ్లిన మేస్త్రి రమణ లైంగిక దాడికి ప్రయత్నించాడు. దీంతో ఆ బాలిక అక్కడ నుంచి తప్పించుకొని తాండవ గ్రామంలోకి వెళ్లి వేరొకరి సెల్ ద్వారా తల్లిదండ్రులకు మాధవనగరంలో ఉన్న తమ బంధువులకు సమాచారం అందించడంతో వారు పాఠశాల వద్ద చేరుకొని మేస్త్రి రమణకు దేహశుద్ధి చేశారు. అక్కడి నుంచి రమణ జారు కోవడంతో అప్పుడే వచ్చిన పాఠశాల ఉపాధ్యా యులకు జరిగిన విషయం చెప్పి ఉపాధ్యా యులు అనుమతితో తమ పాపను తల్లిదండ్రులు స్వగ్రామమైన ఆడాకుల తీసుకెళ్లిపోయారు. అయితే రమణకు తాండవలో బంధు వులు ఉండటంతో ఇక్కడ పెద్దలు రాజీ చేసే ప్రయత్నం చేసినప్పటికీ చర్చలు విఫలం కావడంతో శుక్రవారం రాత్రి బాలిక తల్లి నాతవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయమై నాతవరం ఎస్సై డి.లక్ష్మీనారాయణను వివరణ కోరగా బాలిక తల్లి ఫిర్యాదు అందిందని, విచారణ చేస్తున్నామన్నారు.

## వైభవంగా ద్వితీయ పాలు కొలుపు పార్తన మహోత్సవాలు

విశాలాంధ్ర - అనకాపల్లి : స్థానిక గవరపాలెం సంతబయల ప్రాంతంలో శ్రీ పెదరమా తొడుపెద్దు సేవా సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ పాలు కొలుపు పార్తన మహోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. 45 తోడపెద్దుల సేవా సంఘాలు తమ తోడపెద్దులతో పట్నంలోని ఊరేగింపు నిర్వహించారు. ముందుగా తోడ పెద్దుల ఊరేగింపును మాజీ మంత్రి దాడి వీరభద్ర ప్రారంభించారు. ఆడారి నూకయ్య సేవ గరిడి సారధ్యంలో మాజీ దాడి వీరభద్ర రావు పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ఆడారి నాగ భూషణం ఆడారి జగన్నాధ రావు ముఖ్య ప్రోత్సాహకులుగా ఉన్న ఈ మహోత్సవాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన అనకాపల్లి వై.సి.పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ .ఎక్కడా ఏ ప్రాంతంలో చూడని విధంగా 45 తోడు పెద్దుల సేవా సంగాల ఆధ్వర్యంలో తోడుపెద్దులు ఈ ప్రాంతానికి వేంచేసి రాత్రి నుండి కూడా కోలాహలంగా ఉన్నాయని సేవా గరిడి, కోలాటాలు, తప్పెట గుళ్ళు అన్ని కూడా ఈ మహోత్సవాలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ 45 తోడి పెద్దులను అనకాపల్లి ప్రాంతమంతా ఊరేగిపుగా వెళ్ళి శారదా నది తీరంలో ప్రత్యక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సుమారు పదివేలమందికి అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మన పురాతన సంప్రదయాలను గుర్తు చేస్తూ ప్రస్తుత యువకులకు పురాతన సంప్రదాయాలు తెలియజేసేలా ఆధ్యాత్మిక చింతన పెంపొందించే విదంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మాదుల పాలెం సేవా గరిడి, వెంకటాపురం నుండి వెదురు వారి సేవా గరిడి, మల్కాపురం నుండి ఊరుమాటి వారి సేవాగిడి, వాత్రపల్లి నుండి సరగడం అప్పలనాయుడు సేవా గరిడి, అగనంపూడి నుండి అగనంపూడి వారి సేవాగరిడి, గవర్ల అనకాపల్లి నుండి దాడి వారి సేవా గరిడి, ఉమ్మలాడ నుండి మొల్లేటి వారి సేవా గరిడి, నాగులపల్లి నుండి పొలమరిశెట్టి వారి సేవా గరిడి, మునగపాక నుండి ఆడారి వారి సేవా గరిడి, గొల్లల పాలెం నుండి ముల్లి వారి సేవా గరిడి, మునగపాక నుండి ఎర్రంకి సేవా గరిడి, పరదేశి నాయుడు, శివరాంపురం సేవా గరిడి, చీడికాడ నుండి పీలావారి సేవా గరిడి, సన్యాసినాయుడు సేవా గరిడి, బక్కవానిపాలెం, గాజువాక, చూచుకొండ, ఎస్ రామవరం, కొండపల్లి, జోగి వాని పాలెం, నరేంద్రపురం, ఉప్పలపల్లి, పెద్ద ముసలివాడ, జాతవరం, ఎదురువాడ, కొండపల్లి, దుద్దుపాలెం, సైతాల పేట, ఎన్‌పేడి, కోనపాలెం, చౌడువాడ, సీతంపేట, గవరపాలెం, చిన్నరాం ప్రాంతాల నుండి సుమారు 45 సేవా గరిడీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, విల్లూరి రమణమూర్తి, దాడి జగన్ ప్రభాకర్, దాడి జైవీర్, కార్పొరేటర్ కొణతల నీలిమ భాస్కర్ అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

# కాఫీ ఉత్పత్తులను దళారుకు విక్రయించి మోసపోవద్దు : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - పాడేరు : కాఫీ ఉత్పత్తులను దళారులకు విక్రయించి మోసపోవద్దని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కాఫీ బోర్డు ఆధ్వర్యంలో పాడేరు మండలం వంజంగి పంచాయతీ దొడ్డి పల్లి గ్రామంలో నాణ్యమైన కాఫీ ఉత్పత్తులపై శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటి ద్వారా గిట్టుబాటు ధర తెలుసుకుని అధిక ధరలను ఎవరు చెల్లిస్తే వారికి విక్రయించాలని కాఫీ రైతులకు సూచించారు. షావుకారు గ్రామంలోకి వచ్చాడని కాఫీ మిరియాలు, గిరిజన ఉత్పత్తులను విక్రయించకూడదని అధికారుల సలహాలు సూచనలు పాటించి గిట్టుబాటు దరలకు విక్రయించాలన్నారు. రైతు ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలను అందిస్తోందన్నారు.కాఫీ ,మిరియాలు సాగు వలన గిరిజన రైతుల తలరాతలు మారాయని చెప్పారు. గిరిజన సహకార సంస్థ కిలో కాఫీకి రూ.270లు చెల్లిస్తోందన్నారు. కాఫీ సాగు చేయముందు గిరిజనుల జీవితాలు దయనీయంగా ఉండేవన్నారు. కాఫీ రైతులు టార్పాలిన్లు, నిచ్చెనలు సరఫరా చేయాలని కోరుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. కాఫీ బోర్డు ఆధ్వర్యంలో పాడేరు మండలంలో 169 కల్లాలను నిర్మించడం జరిగిందన్నారు. చలన చిత్ర ప్రదర్శనల ద్వారా కాఫీ నాణ్యలతపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు.విశిష్ట అతిథి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కాఫీ రైతులకు ఐటిడిఏ నుండి అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నామన్నారు.నాణ్యమైన కాఫీని ఉత్పత్తి చేస్తే మంచి ధర వచ్చి రైతుకు లాభదాయకంగా ఉంటుందన్నారు. దళారులకు కాఫీ ఉత్పత్తులను విక్రయించడం వలన తక్కువ ధర చెల్లించడం తూకంలో మోసాలు చేస్తారన్నారు. దళారులు ఎక్కడ నుండి వస్తారని రైతులను అడిగి తెలుసుకున్నారు. కాఫీ పళ్లను రూ.60లకు, చెర్రీ రూ.180 లు, పార్చిమెంట్ కాఫీని రూ.320 లకు విక్రయించాలని సూచించారు. అధిక ధర చెల్లించే వరకు వేచి ఉండాలని కాఫీ రైతులకు సూచించారు. గ్రామాల్లో కాఫీ రైతులకు గ్రూపులు ఏర్పాటు చేసి కాఫీ ధరలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ముందుగా రూ.45 వేల వ్యయంతో నిర్మించిన కల్లాలను అతిధుల చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం కాఫీ పల్పింగ్ యంత్రంపై కాఫీ పల్పింగ్పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా. టి.నరసింగరావు, కాఫీ బోర్డు డి డి. జయంతి ఘోష్, కాఫీ ఎడి అశోక్, ఎస్ ఎల్ ఓ విష్ణు, విస్తరణాధికారులు రమేష్, భవాని, పలువురు కాఫీ రైతులు పాల్గొన్నారు.

## నూతన ఆసుపత్రి భవనం ప్రారంభం

విశాలాంధ్ర - రాంబిల్లి : మండల కేంద్రమైన రాంబిల్లిలో రూ. కోటి 67లక్షలతో నిర్మించిన నూతన ఆసుపత్రి భవనాన్ని శనివారం నాడు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు భీశెట్టి సత్యవతి,యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు యూ.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు)లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం ఉన్నతంగా ఆలోచించి విద్య,వైద్యానికి పెద్ద పీట వేశారని దేశంలో అనేక రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకునేలా ప్రజలకు సుభిక్ష పరిపాలన అందిస్తున్నారన్నారు.నేవల్ బేస్ నిర్మాణం త్వరలోనే పూర్తవుతున్న నేపథ్యంలో ఆసుపత్రి అత్యధిక ఆదరణ పొందుతుందన్నారు. రాంబిల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రధాన కేంద్రమైన రాంబిల్లిలో నిర్మించిన నూతన ఆసుపత్రిలో త్వరలో అత్యాధునిక వైద్య సౌకర్యాలం దనున్నాయి కాబట్టి ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా ఆసుపత్రి వైద్యులు వైద్యానికి వచ్చే రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి అనారోగ్య సమస్యలకు సరైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హేమంత్, మాజీ డిసిసిబి ఛైర్మన్ సుకుమార్ వర్మ,ఎమ్మార్వో పి.భాగ్యవతి, ఎంపిడిఓ కె. ఎస్.కొండలరావు, ఆసుపత్రి వైద్యాధికారిణి జి.అమృతసాయి మండల జెడ్పిటిసి నాగరాజు, ఎంపీపీ శిరీష, వైసిపి మండల కన్వీనర్ వి.కిషోర్, మాజీ కన్వీనర్ శ్రీనుబాబు,వైసీపీ యువ నాయకులు డిఎస్ఎన్.రాజు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొకారో ఎక్స్ప్రెస్ ముందు పయాణికుల నిరసన

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మండలంలో రేగుపాలెం రైల్వే స్టేషన్ వద్ద శనివారం 300 మంది ప్రయాణికులు రైలు ముందు నించుని తమ నిరసన వ్యక్తం చేశారు.బొకోరో ఎక్స్ప్రెస్ ట్రైన్ లో జనరల్ టికెట్ తీసుకుని రిజర్వేషన్ బోగీలో ప్రయాణిస్తున్న అదే బోగీలో రిజర్వేషన్ చేయించుకున్న వారిచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు రేగుపాలెం రైల్వే స్టేషన్ వద్ద దించేశారు. దీనితో వారు ట్రైన్ ముందు నిరసన తెలియజేశారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తక్షణమే యలమంచిలి పట్టణ ఎడిషినల్ ఎస్సై కె.వెంకట్రావ్ తన సిబ్బందితో రేగుపాలెం రైల్వే స్టేషన్ కి చేరుకుని ప్రయాణికులు ఇటు రైల్వే సిబ్బందితో మాట్లాడి సమస్యను సద్దుమణిగేలా చేసిన అనంతరం ట్రైన్ బయల్దేరింది.ఈ సందర్భంగా ఆ ట్రైన్ రెండు గంటలపాటు రేగుపాలెం స్టేషన్లో ఆగిపోవడంతో ప్రయాణికులు కొంత మేరకు ఇబ్బంది పడ్డారు.

## ఆశ్రమ పాఠశాలల్లో ఇతరులు ప్రవేశం నిషేదం

విశాలాంధ్ర - పాడేరు : గిరిజన సంక్షేమ విద్యా సంస్థలో భద్రత, సురక్షితమైన జీవన వాతావరణ కల్పించడానికి ఇతర వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేసారు. హైకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ చేసిన ఆదేశాల మేరకు ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారులు, ఉపసంచాలకులతో నిర్వహించిన వెబ్ కాన్ఫరెన్స్లో చర్చించి ఉన్నతాధికారులు అనుమతి లేకుండా అనధికార వ్యక్తులను ఆశ్రమ పాఠశాలలోపలకు అనుమతించ కూడదని ఆదేశాలు జారీ చేసారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా గిరిజన సంక్షేమ విద్యాసంస్థల లోపలకు బయట వ్యక్తులు ప్రవేశిస్తున్నట్లు తమ దృష్టికి అందువలన ఐటిడి ఏ పి ఓలకు తగిన సూచనలు జారీ చేసామన్నారు. బాలికల విద్యా సంస్థలలోని డార్మిటరీ మరియ టాయిలెట్ బ్లాక్ లోకి పురుషులను అనుమతిస్తే నిర్వహకులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యాసంస్థలను అధికారకంగా సందర్శించే ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు, ఎం ఎల్ ఎలు, ఎం ఎల్సీలు, ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు, జిల్లా కలెక్టర్, ఐటిడి ఏ పి ఓ, సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ, తాహశీల్దార్, ఎస్.పి., డి ఎస్ పి, సర్కిల్ ఇన్సపెక్టర్, సబ్ ఇన్సపెక్టర్లు, కమీషనర్ పాఠశాల విద్య, డి. ఇ. ఓలు, ఎంఇఓలు, ఎటిడబ్ల్యూ ఓలు, వైద్యాధికారులు ఎంపిడి ఓలను అనుమతిస్తామన్నారు. బాలికల డార్మెంటరీ, మరుగుదొడ్లులకు పురుషులకు ప్రవేశం లేదన్నారు. ఇతర అధికారులు, దాతలు, మీడియా ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు, విధిగా జిల్లా ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్నాకే ప్రవేశించాలన్నారు. గ్యాస్, కూరగాయలు, ఇతర నిత్యావసర నరుకులు పంపిణీదారులు గేటువరకు మాత్రమే అనుమతిస్తారని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసార్ అనుమతి లేకుండా విద్యా సంస్థల ప్రాంగణంలోకి బయటి వ్యక్తులు అడుగుపెట్టకూడదన్నారు. ఉత్తర్వులను ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తలిదండ్రులకు ప్రత్యేకమైన సమయం కేటాయిస్తామన్నారు. ప్రతీ ఒక్కరూ జువైనల్ కోర్టు ఆదేశాలను గౌరవించి పై ఆదేశాలు తు.చ తప్పకుండా పాటించాలన్నారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్య మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుంది

విశాలాంధ్ర - మల్కాపురం : విద్య వల్ల సామాజిక దురాచారాలు, అంతమవుతాయని, మహిళల స్థితిగతులు బాగుపడతాయని, వారి జీవితాల్లో వెలుగులు వస్తాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ- మహిళా అభివృద్ధికి విద్య, చైతన్యం, ఆర్థిక స్వావలంబన, రాజకీయ అధికారం ఎంతో అవసరం అని అన్నారు. మహిళలు విద్యావంతులై, సంఘాలుగా ఏర్పడి, తమ సమస్యలపై పోరాడడానికి సిద్ధం కావాలని అన్నారు. దేశంలో మహిళా ఉద్యమాలు బలోపేతం కావలసిన ఆవశ్యకతను తెలియజేశారు. సమావేశానికి గ్రంథాలయాధికారి శ్రీమతి జి.శిరీష అధ్యక్షత వహించారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం అధికారి వై.అనసూయదేవి మాట్లాడుతూ- పంచాయితీ రాజ్ లో మహిళలకు 50% రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా మహిళల జీవితాల్లో పెను మార్పు సంభవించిందని అన్నారు.ఈ రిజర్వేషన్లు అసెంబ్లీ పార్లమెంటులో కూడా అమలు జరగాలని ఆకాంక్షించారు. సమావేశంలో తెలుగు అధ్యాపకురాలు లక్ష్మీదేవి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరినీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

## 108లో గర్భిణి ప్రసవం

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలోని తీగలవలస పంచాయితీ పాములాయి గ్రామానికి చెందిన కిల్లో సుందరి అనే ఓ గర్భిణి శనివారం 108 వాహనంలో బిడ్డకు జన్మనిచ్చింది. శనివారం ఉదయం ఆమేకు పురిటినొప్పిలు రావటంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేందుకు 108 వాహనంలో బయలు దేరారు. నెలలు పూర్తి కావడంతో మార్గం మధ్యలో ఆమె ప్రసవించింది. తల్లిబిడ్డను స్థానిక పీహెచ్సీకి తరలించారు. ప్రస్తుతం తల్లిబిడ్డ క్షేంగానే ఉన్నట్లు ఈఎంటి గోవింద్ తెలిపారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 105వ జయంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలు పీసీసీ సభ్యుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ జన్మించి 105 ఏళ్లు, మరణించి 38 ఏళ్లు అయినా ఆమె ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచారని తెలిపారు. 1966 నుండి 1977 వరకు వరసుగా 3 పర్యాయాలు, 1980 లో నాల్గవ పర్యాయం ప్రధాని మంత్రి గా పని చేసి పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ స్త్రీ జాతికి ఒక సజీవమైన చరిత్ర సృష్టించిన ఘనత ఇందిరా గాంధీ కే దక్కుతుందని తెలిపారు. వ్యవసాయం కుంటుపడిందని, నిరుద్యోగం పెరిగిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పోలవరపు అప్పలరాజు, కర్రి హేమంత్, టేకు సాయి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కొబ్బరి పీచు పరిశ్రమలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో కొరుప్రోలు గ్రామంలో కొబ్బరి పీచు పరిశ్రమలో అగ్నిప్రమాదం సంభవించింది. శనివారం సాయంత్రం రాయుడు కొయిర్ పరిశ్రమ వద్ద కొబ్బరి పీచు నిల్వ ఉంచిన వద్ద విద్యుత్ వైర్లు ను అగ్గి రవలు పడడంతో మంటలు వ్యాపించాయి. దీంతో యజమాని బిక్కిన శ్రీను తదితరులు మంటలు అదుపులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేశారు. అంతలోనే అగ్ని మాపకం కేంద్ర కు సమా చారం అందించడంతో యలమంచిలి, నక్కపల్లి ఫైర్ స్టేషన్ ను వాహనాలు వచ్చి మంటలను అదుపు చేశారు. సూమారు 10 లక్షల నష్టం వాటిల్లిందని యాజమాన్యం వెల్లడించారు.

## ఘనంగా దానప్ప తల్లి మహోత్సవం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : వడ్లపూడి నిర్వాసి కాలనీ కనితి కాళింగ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ దానప్ప తల్లి సారీ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెల్లవారి ఆరు గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి వేలాది మంది భక్తులు దర్శనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రత్యేక పూజలను చేసి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కళింగ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి, బాలకృష్ణ దంపతులు ఉత్తరాంధ్ర కళింగ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దపు జయరాం ఎస్.రవి, సంజీవరావు, స్థానిక నాయకులు ఎస్ కొండలరావు బోడ్డ సన్యాసిరావు ప్రగడ వేణుబాబు, బడ్డ గోవిందా , దుగ్గపు వెంకటఅప్పారావు బిపి సత్యం దుగ్గపు దానప్పలు , పూడి ఆనంద్ కళింగ యూత్ అధిక సంఖ్య సభ్యులు పాల్గని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం ఉదయం నియోజకవర్గ సీఎం కప్పు క్రీడా పోటీలు ఇంఛార్జ్ ఎంపీడీవో మీనా కుమారి, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి జగన్నాథం ప్రారంభించారు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ వంటి క్రీడలకు సంబంధించి జట్లను ఎంపిక చేయడం ద్వారా జిల్లా క్రీడా పోటీలకు ఈ జట్టును పంపించడం జరుగుతుందని ఎండిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమ

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలోని పైడిపాల గ్రామంలో జగనన్న కాలనీకి తీసుకున్న ల్యాండ్ సీలింగ్ భూమి పరిహారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసినట్టు మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. అయితే ఈ భూమికి నష్టపరిహారం ఇవ్వలేదని, ప్రభుత్వం ఇచ్చిన నగదు పైడిపాల సర్పంచ్ రుత్తల జ్యోతి, ఆమె భర్త శ్రీనివాసరావు ఖాతాల్లో పడిందని ఈదే గ్రామానికి చెందిన గుడాల నూకతర్నం, గుడాల అడవిరాజు ఆర్డీవోకు స్పందనలో ఫిర్యాదు చేశారన్నారు. అయితే పైడిపాల బిసి కాలనీకి ఆనుకోని సర్వే నెంబరు 710/1లో గల 1.95 ఎకరాల్లోల 65 సెంట్లు భూమి జగనన్న కాలనీకి తీసుకున్నారన్నారు. ఆ భూమికి సంబంధించి రూ.11,61,875 నష్టపరిహారాన్ని వేరొక ఖాతాలకు జమ చేశారని ఇచ్చిన ఫిర్యాదుపై పూర్తి విచారణ చేశామన్నారు. ఈ పరిహారం గుడాల ఆశ, గుడాల బాల ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. అయితే సీలింగ్ భూమి కావడంతో ఇచ్చిన పరిహారంతో పాటు మిగులు ఉన్న భూమిని లబ్ధిదారులందరికి సమానంగా వారంలో పంపిణీ చేస్తామని తెలిపారు.

## మాటల్లో హుందాతను ఉండాలి

విశాలాంధ్ర - పద్మనాభం : రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సభలు సమావేశాల్లో ఉందాతనంగా మాట్లాడి ప్రజల్లో గౌరవం పొందాలని. దిగజారేతనంగా మాట్లాడకూడదని పద్మనాభం మండల వైసీపీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు అన్నారు,ఇటీవల కర్నూలు సభలో జరిగిన సమావేశంలోమాజీ సీఎం చంద్రబాబు నాయుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ పైన చెప్పు చూపించడం దారుణం అని. ఆయన శనివారం మండల పార్టీ కార్యాలయంలోపత్రిక సమావేశంలో వెల్లడించారు.,ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలు గుండెల్లో సంస్థ స్థానాన్ని సంపాదించడంతో వారం లేక ఇటువంటి దిగజారస్థను చెప్పులు చూపించడం సమంజసం కాదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు, వైసిపి తగ్గా మాట్లాడి ప్రజల్లో గౌరవం పొందాలని ఆయన సూచించారు,

## ప్రకృతి వ్యవసాయ అమలుకు శ్రీకారం

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలం ఎం.బెన్నవరం యూనిట్ పరిధిలోని ప్రకృతి వ్యవసాయం అమలుకు జిల్లా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రణాళిక సిద్ధమైందని యూనిట్ ఇన్చార్జ్ వై.నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది, గ్రామాల్లోని గల సర్పంచ్లు, ఎంపిటిసి, గ్రామ పెద్దలను కలిసి (ఏపిసిఎన్ఎఫ్) ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజెడ్ నేచురల్ పార్మింగ్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 10 వ తేదీ నుండి ఎం.బెన్నవరం, డి.ఎర్రవరం, చెర్లోపాలెం, గన్నవరం, మన్యపురట్ల, శృంగవర గ్రామాల్లో ఆ సంస్థ సిబ్బంది విస్తృతంగా పర్యటిస్తూ గామంలో గల రైతులను చైతన్య పరిచే కార్యక్రమానికి పూనుకున్నారు. ముందుగా ఎంపిక చేసిన గ్రామాల్లోని సర్పంచ్లను, గ్రామ పెద్దలతో పాటు, గ్రామ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో పని చేస్తున్న గ్రామ అగ్రికల్చర్, అసిస్టెంట్, అలాగే గ్రామంలో గల మహిళా సంఘాల, సిపి లేక విఓలను కూడా కలిసి అందుకు అవసర మైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జ్ వై.నాగరాజు మాట్లాడుతూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వారి ఆదేశాల మేరకు యూనిట్కు రావడం జరిగిందని, ఎంపిక చేసిన అన్ని గ్రామాలను సందర్శించి, సర్పంచ్, ఇతర గ్రామ పెద్దలందరకి సమాచారాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా యూనిట్ పరిధిలోని అన్ని గ్రామ సంఘాల నుండి సర్పంచ్, గ్రామ సంఘం ప్రతినిధులు ఆమోదం పొందిన ప్రకృతి వ్యవసాయ పట్ల సభ్యులను కలుపు కొని సమావేశాలు నిర్వహించి పక్కా ప్రణాళికతో ప్రకృతి వ్యవసాయ పద్దతులను గురించి వివరించడం అమలు చేసే విధంగా మహిళలు ,రైతులు, చైతన్య పరిచే విధంగా కృషి చేస్తున్న మహిళను ఐ.బి వాలంటీర్గా ఎంపిక చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి గ్రామాలను సందర్శించడం జరిగిందన్నారు. అలాగే ఈ నెల16న జరిగిన నాతవరం మండల మహిళా సమాఖ్య సమావేశానికి ఎం.టిఎం రామకృష్ణ, మరో పిఆరపి వై.జి.గంగాభవాని, ఐ.సి.ఆర్ పి భరత్ కుమార్ హాజరవుతారన్నారు.

# బలిమెల నీటి వినియోగంపై ఇరురాష్ట్రాల అధికార్లు సమావేశం

విశాలాంధ్ర - సీలేరు : ఆంధ్రా ఒడిశా ఉమ్మడి నిర్వహణలో ఉన్న బలిమెల జలాశయం నీటి వినియోగంపై శనివారం ఒడిశా మల్కన్గిరి జిల్లా బలిమెల ఛీఫ్ కనస్ట్రక్షన్ ఇజనీర్ పొట్టేరు ఇరిగేషన్ కార్యాలయంలో ఇరురాష్ట్రాల అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు.

2022-2023 నీటి సంవత్సంలో జులై నుంచి అక్టోబర్ చివరి నాటికి ఏపి రాష్ట్రాల అధికారులు సమీక్షా సమావేశం నిర్వ హించారు. 2022-2023 నీటి సంవత్సరంలో జులై నుంచి అక్టోబర్ చివరి నాటికి ఏపి రాష్ట్రాలు ఎంతెంత నీటిని వినియోగించుకున్నాయో లెక్కలను తేల్చారు. అక్టోబర్ చివరి నాటికి ఆంధ్రా తన వాటాగా 12.0946 టిఎంసిలు(2021-22 నీటి సంవ త్సరంలో అధికంగా వినియోగించుకున్న 5.8765 టిఎంసితో కలిపి) వినియోగించుకున్నట్లు ఒడిశా 20.7044 టిఎంసిలు వినియోగించుకున్నట్లు లెక్కలు కట్టారు. దీని ప్రకారం ఒడిశా ఆంధ్రా కంటే 8.6198 టిఎంసిలు అధికంగా వినియోగించుకున్నట్లు లెక్కలు తేల్చారు. ప్రస్తుతం బలిమె జోలాపుట్ జలాశయాల్లో మొత్తం 65.9537 నీటి నిల్వలు ఉన్నాయని, ఇందులో ఆంధ్రా వాటా 372866 టిఎంసిలలు గాను ఒడిశా వాటా 28.6669 టిఎంసిలు గాను ఇరురాష్ట్రాల అధికార్లు నిర్ణయించారు. ప్రస్తుతం ఇరురాష్ట్రాల అవసరాల నిమిత్తం 1000 క్యూసెక్కుల చొప్పున నీటిని బలిమెల జలాశయం నుంచి వినియోగించు కోవడానికి ఇరురాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరింది. ఈ సమావేశంలో ఒడిశా తరపున పొట్టేరు ఛీఫ్ ఇనస్ట్రక్షన్ ఇంజనీర్(సివిల్) చంద్రశేఖర్మిశ్రా, బలిమెల హైడ్రో కార్పొరేషన్ జనరల్ మేనేజర్ బి.నారాయణ సతాపాత్యది డిప్యూటీ జనరల్ మేనేజర్ జ్యోతిర్మయి దాస్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ప్రవుల్ కుమార్జెన, అసిస్టెంట్ మేనేజర్ రాకేష్, పాణిగ్రహి, ఏఈఈ ఉమాశంకర్సాహో, ఏఈ గదాధర్ప్రధాన్ పాల్గొనగా ఆంధ్రా తరపున సీలేరు కాంప్లెక్స్ ఏపి జెన్కో సూపరిండెంటెంట్ ఇంజనీర్ కెకెవి.ప్రశాంత్ కుమార్, ఈఈలు జాకీర్హుస్సేన్, ఎ.లక్ష్మీనారాయణ, ఏడి, ఏఈడి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - యస్. రాయవరం :చంద్రబాబు నాయుడు సభకు జనాలు వచ్చిన మాత్రం ఓట్లు పడవని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. శనివారం మండలంలో పేట సూదిపురం గ్రామంలో గడవగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభలో జనాన్ని చూసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. రాజకీయాల్లో అటువంటి మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ పథకాలు మించి ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, తహసీల్దార్ పి. శ్రీనువాసురావు, ఎఈలు దుర్గశంకర్, శ్రీనివాస్, వైసీపీ నాయకులు పొలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, శ్రీపతిరాజు, సర్పంచులు కురందాసు గణేష్, కొప్పిశెట్టి సత్యం,మల్లె లోవరాజు, ఎంపిటిసి రాము తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రధానమంత్రి ఆవాస యోజన వైయస్సార్ గ్రామీణ'పై అవగాహన

విశాలాంధ్ర - నాతవరం : ప్రధానమంత్రి ఆవాస యోజన వైయస్సార్ గ్రామీణ పథకంపై శనివారం నాతవరంలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన హౌసింగ్ పిడి కూర్మనాయుడు లబ్ధిదారులకు పథకంపై అవగాహన కల్పించి మంజూరు పత్రాలను అందజేశారు. ప్రధానమంత్రి యోజన పథకం మండలంలో 730 మంది ఇళ్లు ఇవ్వడం జరిగిందని, నాతవరం 48 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం నాతవరం ఎస్సీ కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీ లేఅవుట్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.రోజారాణి, ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ చైనులు, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ రాజేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ ఫెస్టివల్ 2022 పోటీల్లో డిగ్రీ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన యూత్ ఫెస్టివల్ 2022 సాంస్కృతిక కార్యక్రమాలలో నర్సీపట్నం డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ పోటీల్లో గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. డ్రాయింగ్లో ఎం.మధు బాబు ద్వితీయ స్థానం, జి.గణేష్ తృతీయ స్థానం, గ్రూప్ డిస్కసన్లో కళాశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం, క్విజ్లో తృతీయ స్థానం సాధించారన్నారు. దీనిని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ పిఒలు డాక్టర్ సుభాషిణి, కొండలరావు, మేనేజర్గా వెళ్లిన ఎస్.సురేష్బాబు, బహుమతులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - నర్సీపట్నం : 55వ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద శనివారం విద్యార్థులకు పలు విభాగాలలో పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన రిటైర్డు లైబ్రేరియన్ జి.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని రోజువారి కార్యక్రమంగా మార్చుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ గ్రంధాలయాన్ని విధిగా ఉపయోగించుకోవాలని, తద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం పోటీల్లో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ముంచింగీపుట్టు : మండలంలో గల జర్రెల పంచాయితీ మండభ గ్రామంలో పి ఎం ఏవై గ్రామీణ పథకంలో మంజూరైన ఏడు గృహాలకు ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్ బి భాగ్య వతిలు గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సర్పంచులు మాట్లాడుతూ పీఎం ఏవై గ్రామీణ పథకంలో భాగంగా జరెల పంచాయతీ పరిధిలోని 33 గృహాలు మంజూరు అయిందని వారు అన్నారు. గత ప్రభుత్వంలో నిరుపేదలకు గృహాలు మంజూరు కాకపోవడంతో నిరుపేద కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు పేర్కొన్నారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కులాలకు మతాలకు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి గృహాలు మంజూరు చేస్తున్నారని వారన్నారు అలాగే మండిభ గ్రామంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో మూడు గృహాలకు గ్రౌండింగ్ చేసామన్నారు ప్రతి లబ్ధిదారుడు గృహాలు నిర్మించుకునేందుకు రెండు లక్షల 15 వేల రూపాయల నిధులు ఒక్కొక్క గృహానికి మంజూరు చేస్తున్నారని హౌసింగ్ శాఖ వారు ఇచ్చిన కొలతల ప్రకారం గృహాలు నిర్మించుకోవాలని అన్నారు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో గృహ నిర్మాణాలకు గాను గ్రౌండ్ వరకు నిర్వహించమన్నారు గృహలబ్ధిదారులందరూ త్వరితగతిన గృహాలను పూర్తిచేసుకుని గృహప్రవేశలు చేసి కుటుంబాలతో ఆనందంగా ఉండాలని ఎంపీపీ సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె. సాయికుమార్ సచివాలయ కార్యదర్శి ఓనంరాజు,వైసిపి నేత నాయకం, సురేష్, జి శంకర్ రావు,నాతో పాటు గృహలబ్దారులు పాల్గొన్నారు.

## నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నాతవరం : 8వ తరగతి చదువుతున్న బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన తాపీ మేస్త్రి పిలక రమణపై కఠిన చర్యలు తీసుకోవాలి అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) సిఐటియు డిమాండ్ చేసింది. శుక్రవారం తాండవ హైస్కూల్లో విద్యార్థిని జరిగిన ఘటనపై ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కెవి. సూర్యప్రభ, మండల కార్యదర్శి బి.లావణ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు విద్యార్థిని కుటుంబ సభ్యులును, పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ను కలిసి జరిగిన ఘటనను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కెవి.సూర్యప్రభ మాట్లాడుతూ విద్యార్థిని ఆఘత్యానికి పాల్పడిన పిలక రమణపై పోస్కో, నిర్భయ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీలేరు కళాశాల ప్రిన్సిపాల్గా వినోద్బాబు బాధ్యతలు

విశాలాంధ్ర - సీలేరు : జికెవీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా ఎం.వినోద్బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాలుగు సంవత్సరాలు ప్రిన్సిపాల్గా పని చేసిన వినోద్బాబును సీలేరు కళాశాలకి రెగ్యులర్ ప్రిన్సిపాల్గా నియమిస్తూ ఉన్నతాధికార్లు ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు గత ఏడాదిగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్గా కొనసాగుతున్న ఎ.సాయిరామ్ నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలను చేసిన ప్రిన్సిపాల్కు ఇన్చార్జ్ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ స్వాగతం పలికారు.

## నిర్వాసితుల ఆందోళనలకు బొడ్డేడ ప్రసాద్ మద్దతు

విశాలాంధ్ర - రాంబిల్లి : 20 రోజులుగా వాడనర్సాపురం నేవీ మెయిన్ గేటు వద్ద తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నేవీ నిర్వాసిత 8 గ్రామాల ప్రజలు శాంతియుతంగా చేస్తున్న ఆందోళనా శిభిరాన్ని శనివారం నాడు ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ సందర్శించి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా నేవి నిర్వాసితులు చేస్తున్న ఆందోళనలకు పరిష్కారం లభించక పోవడం తనకు బాధగా ఉందని 8 గ్రామాల పెద్దలు చర్చించుకుని నియోజకవర్గ ఎమ్మెల్యేతో కలె క్టర్తో తమ సమస్యలకి పరిష్కారం చూపించమని అడగమని చెప్పారు. తాను కూడా మంత్రితో ఈ విషయంపై చర్చించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. అనంతరం ఆందోళనలో పాల్గొన్న నిర్వాసితుల భోజన ఖర్చులకి తన వంతుగా రూ. లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఫిషరీస్ జేడీ లక్ష్మణరావు, ఎమ్మార్వో పి.భాగ్యవతి ఆందోళనల వద్దకు చేరుకుని పలు విషయాలుపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు, నిర్వాసితుల పెద్దలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - అనంతగిరి : మండలం కాశీపట్నం గ్రామంలో మండల ప్రాథమిక ఉన్నత ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న ఆహార పథకం పర్యవేక్షక అధికారులు అకస్మాత్తుగా పర్యవేక్షించడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షక సీఐ. జి.వెంకటరావు, మరియు డి రవికుమార్ పర్యవేక్షక ఎస్ఐ తనిఖీలు నిర్వహించారు. రాష్ట్రంలోని జిల్లా విద్యాధికారులందరూ జగనన్న గోరుముద్ద సక్రమంగా అమలు చేయడం కోడిగుడ్డు, చెక్కీలు సరఫరా చేయడం అన్ని మాన్యుల్ని అప్డేట్ చేయడం కోసం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టారన్నారు. సీఐ వెంకటరావు విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. మధ్యాహ్న భోజన పథకం పై విద్యార్థులతో కలిసి ఆరా తీశారు. సిఐ మాట్లాడుతూ రోజువారి మెనూ ఖచ్చితంగా పాటించాలని విద్యార్థులు హాజరు మెనూ సరఫరా కు సంబంధించి జగనన్న గోరుముద్ద అమలును ఎంఈఓలు పర్యవేక్షించాలని తెలియ జేశారు. గుడ్డు మరియు చెక్కిలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఏ.మల్లికార్జున రావు, పీసీ కమిటీ చైర్మన్ పంచాడి శంకర్రావు పాల్గొన్నారు.